
# విముక్తి

టి.కె.జగన్నాథం




తప్పదిక. తక్షణం ఏదో ఎమర్జెన్సీ మెషర్ తీసేసుకోవాల్సిందే. లేకుంటే పద్మని పట్టడానికి పగ్గాలుండవు. తన్ని అంత చులకన చేస్తుందా? వాళ్ళ నాన్నకి తన్ని చూపించి కిల కిలా నవ్వుతుందా? ఇంకేం సమం దానికి? పెళ్ళై కాపురాని కెళ్ళని గ్రాడ్యుయేటువమ్మ తను. తెల్లగా, పచ్చగా, నాజూగ్గా ఉండవచ్చు గాక— ఐతేం? అఫ్టరాల్ ఒక గరల్ — స్త్రీ — తన్నింత చులకన చెయ్యటమే!— అబ్బ! తెల్లగా, పచ్చగా ఎంత నాజూగ్గా ఉంది పద్మ? పోంఁ పోంఁ ఆ ఎల్డీసీ గాణ్ణి పెళ్ళి చేసుకొంది. ఆ నో మూడేళ్ళు పోతే ఎలాగూ ఆయ్యేఎస్ ముగిస్తాడు గదా— ఎంచక్కా సబ్—కలెక్టర్ పెళ్ళాం అయ్యుండకూడదూ?

అవును. తను సబ్—కలెక్టరై పద్మ భర్త పని చేస్తున్న తాలూకాఫీసుకి ఇన్స్పెక్షన్ కెళ్ళాడు. తాసీల్దారు తన పక్కనే నించున్నాడు చేతులు కట్టుకుని.

"చూడండి వెంకట్రామగారూ! ఈ ఎల్డీసి ఉన్నాడే వీడేమండీ పొట్ట స్లాకూ, అకు చెప్పు లానూ — అనలా స్లాకు వీడిది కాదని నా నమ్మకం. మీరా విషయం ఇన్వెస్టిగేట్ చేసి నింపాదిగా రిపోర్టు పంపుదురుగానీ— ఈ ఎల్డీసీని తక్షణం సస్పెన్షన్‌లో ఉంచెయ్యండి. తరవాత సంగతి నేను చూసుకుంటాను." ఫినిష్. అప్పుడు వీడు ఆది వారం ఆదివారమూ పద్మ కోసం ఇంకేమొస్తాడు? పద్మ అప్పుడు తన సహాయం కోరి తను బస చేసిన బంగళాకు రాత్రి ఒంటరిగా వస్తుంది. అప్పుడెలా మాట్లాడాలి? తన మాగ్నానిమిటీని ఎలా తెలియ బర్చాలి — ఈ విషయాలన్నీ ఇప్పుడే నిర్ణయించుకోవాలి.

"ఒరే రమేష్! నీవు కెమిస్ట్రీలో రెండు ప్రాక్టికల్స్ వెనక బడ్డావట కదరా? ఏం రోగమొచ్చిందీ— సరిగా చదివి ప్రాక్టికల్స్ కెళ్ళటానికి? నీ మొఖానికి బెల్‌బాటం, పాంటు — పైజమాలా. దూడేకుంత వాడిలా పెద్ద పెద్ద అంగలేసుకుని కాలేజి కెళ్ళటమూ— వెధవ— నువ్వు బి.ఎస్సీ గట్టెక్కి నట్టే—" దీవించారు రమేష్ నాన్న.

వాస్తవంలో కొచ్చి చుట్టూ కంగారుగా చూశాడు రమేష్, పద్మ ఎక్కడ విని పోతుందోనన్న గాభరాతో. ఆమె ఆ పరిసరాల్లో లేదని తెలుసుకొని నెమ్మదిగా— "నీ కెవరు చెప్పారు నాన్నా? ఆ రంగనాథం గారేనా?" అన్నాడు కసిగా.

"అవును. ఏం? చెప్పకూడదా? ఆ మాత్రం నిన్ను గమనించుకుంటున్నాడు పాపం, అదేనా నీ బాధ?" అన్నా రాయన కోపంగా.

స్టూడెంట్స్ ఎవ్వరూ వినరు రంగనాథం గారి మాట. కాని రమేష్ నాన్నకి చిన్నప్పటి క్లాస్‌మేటాయన. "చీటికీ మాటికీ నాన్నకి కంప్లెయింట్లిచ్చి నన్ను నోరు లేని వాణ్ణి చేస్తున్నాడు. నా ప్రాణానికి బాగా దాపురించా డీయనొకడు" అని గొణుక్కున్నాడు.

అసలు తను బి.ఎస్సీ అయ్యాక ఎలాగూ ఎం.ఎస్సీలో గోల్డ్ మెడల్ కొట్టేసి గొప్ప రిసెర్చి చెయ్యక

త్తనమూ, కసీ, దుఃఖమూ, కోపమూ ఒక్కసారి కట్టకట్టుకుని దండయాత్ర చేశాయి. నిస్సహాయంగా బైటపడి పార్కులో ఒంటరిగా ఒక మూల కూర్చున్నాడు.

మరునాటి పొద్దుటే వచ్చాడు రమేష్ క్లాస్‌మేట్. చేతిలో కాలేజీ మేగజైన్ పట్టుకుని. "ఒరే రమేష్! నీవు రాసిన ఎస్సే మన మేగజైన్‌లో వేశార్రా. సైన్స్ ఎగ్జిబిషన్ ఫొటో తీసినప్పుడు నీవూ ఉన్నావు కదా అదీ ప్రింటయిందిందులో. ఇదిగో మేగజైన్" అన్నాడు. ఎగిరి గంతేయాలనిపించింది. వాడికో కప్పు కాఫీ ఇచ్చి సాగనంపాడు. నిన్నటి సాయంత్రం పద్మ వేదన చిటికెలో ఎగిరిపోయింది. ఎప్పుడెప్పుడు పద్మకి తన రచనా, ఫొటో మేగజైన్‌లో చూపిద్దామా అని తొందరపడ్డాడు.

స్నానం ముగించి ముస్తాబై పద్మ వాళ్ళింటి కెళ్ళాడు. ఎక్కడా అలికిడిలేదు. వాళ్ళింట్లో తనెక్కడ తిరిగినా అడ్డు లేదు. దాదాపు ఆ ఇంటి మనిషిలాంటి వాడే తను. పద్మని వెతుక్కుంటూ ఆమె పడగ్గది కెళ్ళాడు. పద్మ ఇంకా పడుకునే ఉంది. మంచి నిద్రలో ఉన్నట్టు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు తెలియ జేస్తున్నాయి. రెప్పవేయటం మరచి ఆమె అందాన్ని తిలకిస్తూ రాతి బొమ్మలా ఉండిపోయాడు. ఆ చెదిరి, ముంగురులు నుదుటిమీద పరచుకున్నాయి. ఎండిన లేత పెదవులు కొద్దిగా విచ్చుకుని చిరునవ్వు తొంగిచూస్తున్నట్టూ, ఆమె ముఖంలో అంతులేని తృప్తి సంతోషమూ తొంగి పొరలుతున్నట్టూ తోచింది. దాని కారణంగూడా ఊహించాడు. ఎద మీద అరగొరగా తొలగిన పయ్యెద, తెల్లగా ఆయు ఇద్దంగా కదులుతున్న వక్షోజాన్ని బహిర్గతం చేసింది. మడిచి ఉన్న కాలిమీద చీర మోకాలు దాటిపోయింది. తెల్లగా మెరుస్తూ పిక్క పైభాగమూ, మోకాలి పైన కొంత మేరా కనబడుతున్నై.

జ్వరమొచ్చినట్టు ఒళ్ళంతా వేడెక్కింది తనకు. వివశత్వమూ మైమరుపూ తనున్న పరిసరాల్ని మరిపించాయి. ఉప్పెన వేగంతో రక్తం గుండెనుంచి ఉబుకుతూ పరసరా అయింది. చెమటలు కమ్మేశాయి. తడబడుతూ వెనుదిరిగి ఒక్క పరుగుతో ఇంటికొచ్చి పడ్డాడు. కళ్ళలో దేహాన్ని దహిస్తోన్న శక్తి శోషించి నీరసం ఆవహించింది. చిన్నగా వణుకుతోంది దేహమంతా. కదలకుండా పడుకున్నాడు తన గదిలో.

నాన్న వచ్చి పిలిచి వెళ్ళాడు ఒకసారి. అప్పటికీ తను కదలకపోవటంతో అదుర్దాగా వచ్చి నుదురు ముట్టి చూశాడు. తను మాట్లాడకుండా పడుకున్నాడు.

"బాగా జ్వరమొచ్చినట్లుందే వీడికి. ఇందాకా బాగున్నాడే. ఏమైంది రా ఇలా వణుకుతున్నావూ?" అన్నాడు లాలనగా. తను ఏం చెప్పగలడు? అసలు జ్వరం నుంచి కోలుకోవాలనే కోరిక ఉంటేగా? బలవంతంగా లేచి బట్టలు మార్చుకుని నాన్న వెంట స్కూటర్లో డాక్టరు దగ్గర కెళ్ళాల్సొచ్చింది. బజార్లో స్కూటర్ మీద వెళుతుంటే కాస్త వేడిమి తగ్గింది. ఆవేశం తగ్గుముఖం పట్టింది. కాని కళ్ళకు ఇందాకటి పద్మ రూపం తప్ప మరేం కనబట్టం లేదు.

డిస్పెన్సరీలో డాక్టరు ప్రశ్నలకి సరిగా జవాబివ్వ లేకపోయాడు. నాన్నే వివరించాడల్లే ఉంది. మరేం ఫరవాలేదని ఏవో మాత్రలిచ్చి పంపాడు.

"రిక్షాలో ఇంటికెళ్ళు. నేనలా పనిచూసుకుని వస్తా" అని నాన్న వెళ్ళిపోయాడు.

తనకు కావలసిన ఏకాంతం లభించింది.

అంత రద్దీలో వేలాది నగర వాసుల మధ్య రణగొణ ధ్వనుల్లో, భూగోళమంతా నిర్జనమై ఏదో భీకర స్వరం మాత్రం నిండి నిబిడీకృతమైనట్టుగా ఉంది ఈ ఏకాంతం.

ఇక తన బతుకంతా ఏకాంతమే. ఇప్పుడు తెలిసొచ్చింది తనకు పద్మ పెళ్ళయి తను పోగొట్టుకున్న దేమిటో.

ఇక బతుకునిండా నిరాశ. గుండెనిండా గుదిబండలా గుబులు — అవే తనకు జీవితాంతం తోడౌతాయి! తన ఇరుల బతుక్కి వీధులే కాని వెన్నెల లుండవు. నాలుగు బజార్లు తిరిగి ఇంటిదారి పట్టాడు.

"రమేష్" అన్న స్వరం విని ఆగిచూశా డావేపు.

రిక్షాలో వస్తున్న కస్తూరి కనబడింది! పైగా రిక్షా దిగి రిక్షావాణ్ణి పంపి తనతో నడక సాగించింది. చేతిలో కంచి.

"ఏమిటో ఒంట్లో బాగాలేదట? ఉన్నట్టుండి జ్వర మెందుకొచ్చిందయ్యా నీకు?" అని అడిగింది.

బావురుమని ఏడ్చేయాలనిపించింది తనకు. బరువెక్కిన ఆలదానికి చల్ల తెమ్మెరలా ఆదరణా సానుభూతీ లభిస్తే కొరవే ముంటుంది?

"కస్తూరీ! నాకో సహాయం చెయ్యగలవా?" అన్నాడు నీరసంగా. తన గొంతులో దైన్యంగుర్తించి ఆశ్చర్యపడిందామె. పైగా తనెప్పుడూ అలా పిలిచి ఎరగడు.

"ఏమిటి?" అంది.

"మీ ఇంటి కెళదాం పద ముందు" అన్నాడు.

"తప్పకుండా" అని మాట్లాడకుండా దారి తీసింది.

దారిలో ఎవరూ తనని గమనించలేదని నిర్ణయించుకున్నాడు. తలుపు తీస్తూనే కాళ్ళకున్న బూట్లతోనే మంచం మీద బోర్లా పడుకున్నాడు.

ఉప్పెనని బడబానలం తరిమింది!

దుఃఖం ముంచుకొచ్చింది. కస్తూరి ముందు బయటపడ్డం ఇష్టం లేక బలవంతాన నిగ్రహించుకున్నాడు. కాసేపటి కెలాగో తమాయించుకొని కూర్చొ గలిగాడు. అనరికే కస్తూరి చక్కగా కాఫీ తయారు చేసి తీసుకొచ్చింది.

కాఫీ తాగుతూ, "కస్తూరీ! నాకీ ఇంట్లో ఒక్క రోజు ఆతిథ్యమివ్వు. నేనిక్కడున్నట్టు ఎవరికీ తెలీకూడదు. ఏమీ ప్రశ్నించకూడదు. మెల్లిదిగా నేనే చెప్తాను" అన్నాడు.

ఆశ్చర్యంగా చూసింది కస్తూరి.

"ఏమి టివాళ ఇలా..." అనేంతలో సైకి కేవాడు.

"ప్లీజ్, ప్రశ్న లెయ్యకు. సరే! నీకు ఇష్టం లేదనుకుంటాను. లేక నేను కోరిన సాయం నీవల్ల కాదనుకుంటాను—వెళతాను" అన్నాడు.

"నో, నో, మరేం మాట్లాడకు. నీ ఇష్టం. కానీ వేళకు అన్నం అదీ తిను" అని లోపలికెళ్ళింది కస్తూరి.

మాట్లాడకుండా పడుకున్నాడు. అన్నం వద్దన్నాడు. ముఖం పీక్కుపోయింది.

అతడి కోసం ఇంట్లో వెతుకుతూ అదుర్దా పడుతున్నారని కస్తూరికి తెలిసి బాధ పడింది. ఆమెకీ అన్నం సయించలేదు. ఏదైనా మాట్లాడించబోతే వెళ్ళిపోతాడేమోనని భయం వేసింది. తరచి అడిగింది వాళ్ళింట్లో వాళ్ళని. ఏమైనా తిట్టారా? కఠినంగా మాట్లాడారా? డబ్బడిగితే ఇవ్వలేదా? వూహూ—అదేం లేదు. మరేమిటి విపరీతం?

సాయంత్రానికి నాలుగు కప్పుల కాఫీ మాత్రం తాగాడు. కలత నిద్ర కమ్మింది. ఎవరి మీదో కసి ఏదో కోపం. చేతకాని తనం. అన్నిటినీ బ్లర్ చేస్తూ పద్మ రూపం! అదో మాగ్నిఫిసెంట్ అబ్సెషన్ — సాటర్న్ మానవుల్ని ప్రభావితం చేసే వింత శక్తి — డ్రాకులా టచ్. దీన్నుండి తన బయట పడలేడు. శరీరాన్ని కోరిక కాల్చేస్తుంది. మగత. ఎబ్‌నార్మాలిటీ.

చల్లని చెయ్యి తాకింది నుదుటిని. ఎవరిదో తెలియటం లేదు. హాయిగా అమృతం చిలకరించినట్టుగా, వేళ్ళ తాలూకు మెత్తటి స్పర్శ. ఆ చెయ్యి అలాగే అదుముకున్నాడు బలంగా. స్త్రీ స్పర్శ స్మృతికి తెలిసింది. నరాలు చిట్లే ఆవేశం— భూమ్యాకాశాల్ని ఒకటి చేసేంతటి ఆరాటం— చేతి నలాగే పట్టుకుని ఆ చెయ్యి తాలూకు మనిషి నలాగే లాక్కున్నాడు. నరాలు తెగి, రక్తం చిట్లి పెటిల్లుమని బయటికొచ్చే టెన్షన్. పెనుగులాట—నిరర్థకమైన పెనుగులాట. ఎందుకో అర్థం కావటం లేదు.

సాచి లెంపకాయ కొట్టింది కస్తూరి. తెలివొచ్చింది తనకు.

"కస్తూరీ! నువ్వేనా?" అన్నాడు. బహిహాద్రి కరిగి నీరై పారింది.

"రమేష్! ఏమిటీ వైపరీత్యం? ఏమైంది నీకు? ఎందుకిలా తయారయ్యావు. నువ్వు బాధ పడితే సహించలేను. ఏ క్యావర్బిందేమో అర్థమైంది. ఏమైనా చేస్తాను నీ కోసం. కాని ఆవేశం వదిలి ఆలోచించి అదే కావాలనుకుంటే సరే!" అంది కస్తూరి ఆవేశంగా లేస్తూ.

"రా" అని దూకుడుగా రమేష్ పక్కకూర్చుని అతణ్ణి దగ్గరగా లాక్కుంది. కళ్ళలో తడి!

రమేష్ చటుక్కున మంచం దిగాడు ఒళ్ళంతా చల్లబడి మనసంతా హాయిగా తయారైంది. తను మరో క్షణంలో చెయ్యబోయింది గుర్తొచ్చి వణికిపోయాడు.

మాట్లాడకుండా "థాంక్యూ కస్తూరీ! థ్యాంక్యూ వెరీమచ్! నీ వివాళ నాకు చేసిన మహోపకారం ఒక మనిషికోసం మరే మనిషి చేసి ఉండదు. వస్తా" అని చీకట్లోకి విసవిస నడుచుకొంటూ వెళ్ళిపోయాడు, ఏడుపాస్తున్న కస్తూరిని వదిలేసి. *